క్లుప్తంగా

చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల మాజీ ఎంపీపీలు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

23న పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో ఈనెల 23న సంఘం చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సీఈఓ సద్దుపల్లి బాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 1నుంచి సెప్టెంబర్ 22వరకు జమ ఖర్చులు, ఆస్తులు, అప్పుల పట్టిక ఆమోదం, ఆడిట్ రిపోర్టు, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సదుపాయాల గురించి చర్చించనున్నట్లు తెలిపారు. సంఘం సభ్యులు, రైతులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎంపీడీఓకు వినతి



రామన్నపేట : ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

రామన్నపేట : తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ పలువురు పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. పంచాయతీల్లో నిధులు లేకపోవడం వల్ల నిర్వహణ చేయలేక ప్రజలనుంచి ఒత్తిడికి గురవుతున్నామన్నారు. పేర్కొన్నారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో బి.చంద్రశేఖర్, ఖదీర్, స్వరూప, జ్యోతీ, పవన్, రసూల్, వేణు, ఉపేందర్, అయ్యప్పరెడ్డి, రమాదేవి, సుధ, శిరీష, వెంకటేష్, విశాల్, సుమన్, పావని, కవిత, ఉమాశంకర్, మహేష్, వేణు, లక్ష్మీనర్సమ్మ, మోహన్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు సీహెచ్ రామకృష్ణ, అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్‌కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీలలో నిధులు లేక ప్రజలకు మౌలిక సదుపాయాలు సమకూర్చడంలో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కార్యక్రమంలో కనుకరాజు, సర్వర్‌నాయక్, ఇందిర, శశికాంత్, తిరుమల చారి, సాయిలు, శ్రీలత, మీన పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో శుక్రవారం మసీద్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ హషం ఫారుఖీ, ఉపాధ్యక్షుడిగా ఎండీ అక్బర్‌అలీ, కోశాధికారిగా షేక్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ అస్రారుద్దీన్, కార్యవర్గ సభ్యులుగా ఎస్.కె పాషా, ఎండీ హుస్సేన్‌షరీఫ్, సయ్యద్ యాకుబ్‌అలీ, ఎండీ ముస్తఫాఖాన్, ఎండీ ఆర్షద్, ఎండీ అఖిల్, ఎండీ తబ్రేజ్, ఎండీ ఖాజాఅజీముద్దీన్‌లును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గౌసొద్దీన్‌ఖురేషి, ఫయాజ్ అలీఖాన్, రహీమ్‌షరీఫ్, యూసఫ్‌ఖాన్, ఇక్బాల్, సోహెల్, నిజాముద్దీన్, నజీబ్ ఫారూకి, ఇలియాస్‌ఖాన్ పాల్గొన్నారు.

జిరాక్స్ మిషన్ బహూకరణ



హెచ్‌ఎం నిర్మల జ్యోతికి జిరాక్స్ మిషన్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల జెడ్పీ హైస్కూల్ 2015–16 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం హెడ్మాస్టర్ నిర్మల జ్యోతికి జిరాక్స్ , ప్రింటర్ మిషన్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాముల పర్తి నరేష్ చారి, చీర గణేష్, ఉచ్చింతల ప్రవీణ్ కుమార్, జూపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

హష్మతుల్లా షాకు నివాళి

భువనగిరి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సయ్యద్ హష్మతుల్లా షా వర్ధంతిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కూర వెంకటేశం, రాములు, దత్తు యాదవ్, వెంకటేష్, ప్రమోద్‌కుమార్, బీసుకుంట్ల సత్యనారాయణ, జహంగీర్, స్వామి, లక్ష్మీబాయి, పిట్టల బాలరాజ్, చిన్న, ప్రకాష్, నాగరాజు,అవేజ్, యూనిస్, శంకర్, సురేందర్, ఈరపాక నరసింహ పాల్గొన్నారు.

అధికారులు మారినా.. బోర్డుపై మారని పేర్లు



బదిలీ అయిన అధికారుల పేర్లు సమాచార బోర్డుపై తొలగించని దృశ్యం

భువనగిరిటౌన్ : అధికారులు మారి నెల రోజులు గడుస్తున్న మున్సిపల్ కార్యాలయంలో సమాచార బోర్డుపై అధికారుల పేర్లు మాత్రం మారలేదు. ప్రస్తుతం ఏ అధికారి విధులు నిర్వర్తిస్తున్నాడో అన్న సమాచారాన్ని బోర్డుపై తెలియజేయకపోవడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ కార్యాలయంలో టౌన్‌ప్లానింగ్ అధికారి కృష్ణవేణి, టెక్నికల్ ఆఫీసర్ సత్యమూర్తి, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ నరేష్, రెవెన్యూ విభాగం సాంబయ్య, టీఎంసీ కవిత ఇటీవల బదిలీ అయ్యారు. బదిలీ అయి నెల రోజులవుతున్న వారి పేర్లు సమాచార బోర్డుపై అలాగే కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా మున్సిపల్ చైర్మన్ పేరు కూడా సమాచార బోర్డుపై రాయించలేదంటే ఆ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఇట్టే అర్థమవుతోంది.

హైవేపై చెత్తాచెదారం తొలగింపు



బస్టాండ్ సమీపంలో తొలగించిన చెత్త



చిన్నకొండూర్ చౌరస్తా వద్ద..

చౌటుప్పల్ : పట్టణంలోని జాతీయ రహదారికి ఇరువైపులా, డివైడర్ మధ్యలో నాటిన కోనోకార్పస్ చెట్లను ఇటీవల తొలగించారు. అయితే తొలగించిన చెట్ల కొమ్మలు, ఆకులు, ఇతర చెత్తను తొలగించకుండా రోడ్డుపై వదిలేశారు. దీంతో జాతీయ రహదారిపై చెట్ల వ్యర్థాలు పేరుకుపోయి ఏర్పడుతున్న సమస్యలపై ఈ నెల 19న సాక్షి దినపత్రికలో నరికారు.. వదిలేశారు అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. శుక్రవారం చెట్ల కొమ్మల వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని పూర్తిస్థాయిలో తొలగించారు. వ్యర్థాలు తొలగించడంతో హైవే విశాలంగా మారి ట్రాఫిక్ సమస్య తీరింది. దీంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

మోత్కూరు : కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జమిలి ఎన్నికల విధానం వల్ల ప్రజాస్వామ్యం బలహీన పడటమే కాకుండా రాష్ట్రాల హక్కులను హరించే విధంగా తయారవుతుందన్నారు. ప్రజా స్వామ్య ఎన్నికలు కాకుండా అధ్యక్ష తరహా పాలనగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.

గోదావరి జలాలు అందించాలి

గుండాల : నవాబుపేట రిజర్వాయర్ నుంచి మండలానికి గోదావరి జలాలు అందించాలని మాజీ జెడ్పీటీసీ కోలుకొండ లక్ష్మీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలానికి సాగు నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



మోత్కూరు : పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ జోత్స్న



మోటకొండూర్ : పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

మోత్కూరు : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సీడీపీఓ జోత్స్న అన్నారు. మండలంలోని పాటిమట్ల గ్రామంలో శుక్రవారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్, ఆకు కూరలు, పండ్లు, కూరగాయలు, మొలకెత్తిన గింజలు తినడంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. వైద్యాధికారి ఎం.హేమంత్‌కుమార్ మాట్లాడుతూ తల్లులు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. తల్లులు ఎంత శుభ్రత పాటిస్తే పిల్లలకు వ్యాధులు రావన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీహెచ్.జ్యోతి, పీహెచ్‌ఎన్ సరిత, ఏఎన్‌ఎం రేణుక, హెడ్‌మాస్టర్ వెంకన్న పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో శుక్రవారం పోషణ అభియాన్ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారంతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. పోషకాలు లేని ఆహారం తీసుకుంటే రోగ నిరోధక శక్తి తగ్గడంతో అనారోగ్యం భారీన పడతామన్నారు. వయస్సుకు తగిన బరువు లేని పిల్లలను గుర్తించి వారి ఎదుగుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి, హైస్కూల్ హెడ్మాస్టర్ రోజారాణి, అంగన్‌వాడీ టీచర్లు మంజుల, సుమలత పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

మోటకొండూర్: ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి భూమండ్ల స్వాతి అన్నారు. శుక్రవారం మండలంలోని అమ్మనబోలు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోషణ మాసోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, వసంత, సిద్దమ్మ, విజయరాణి, సంతోష, రేణుక పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మాపురం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం–1, 2లలో, కురుమ గూడెం అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం గర్భిణులకు సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అలాగే హెల్త్ చెకప్‌లు నిర్వహించి విటమిన్ ఏ, ఐరన్ సిరప్స్ అందజేశారు. కార్యక్రమానికి డాక్టర్ కాంచన లక్ష్మి, ఐసీడీఎస్ ప్రాజెక్టు రాయగిరి సెక్టార్ సూపర్‌వైజర్ ఊర్మిల, ఆశకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బొమ్మలరామారం(తుర్కపల్లి) : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ రేకల స్వరాజ్యం అన్నారు. తుర్కపల్లి మండలంలోని గంధమల్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల బచ్చల్ గూడలో శుక్రవారం ఏర్పాటు చేసిన పోషన్ మాసోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రాహుల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయరాణి, ఏఎన్‌ఎం పద్మ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని బోగారం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభను నిర్వహించారు. తల్లులకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్‌సెంటర్ వైద్యుడు వెంకట్, సూపర్‌వైజర్ హేమలత, ఏఎన్‌ఎం రత్నకుమారి, అంగన్‌వాడీ టీచర్లు శోభ, వసంత, పారిజాత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం



ఆలేరురూరల్ : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ శంకరయ్య

ఆలేరురూరల్ : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకయ్య అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను శుక్రవారం మండల విద్యాధికారి జంగిటి కృష్ణతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్, ఎస్ఐ రజినీకర్, ఎస్‌టీఓ కట్టా శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బెజ్జ బాలకృష్ణ, బండిరాజుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని ఎస్ఐ యుగేంధర్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు కార్యక్రమంలో భాస్కర్, శ్రీనివాస్, బాల్ రాజు, ఉపేందర్, శ్రీనివాస్, సైదులు, స్వామిరాజు , చండీ ప్రసాద్, మల్లేశం, సంధ్యారాణి, జయరాణి, మాదవి, రాం ప్రసాద్, జిలాని, శివాజీ, స్వామి, లింగయ్య పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడాపోటీలు కొనసాగుతున్నాయి. శుక్రవారం బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జే కృష్ణ, ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి పీ మధు, పీఈటీలు కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, సంపత్, శోభారాణి, వరలక్ష్మి, ప్రభ, ఆశా బేగం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడలు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేతిరెడ్డి రఘురామ్ రెడ్డి, రాజగోపాల్, ప్రభాకర్‌రెడ్డి, మల్లేష్, రఘువీర్, రవి, గోపాల్, నాగరాజు, విశ్వరూపం, శ్రావణ్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. అండర్–14, అండర్–17 విభాగాలలో విద్యార్థినులకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం టి.రా జారెడ్డి, నర్సింహారావు, ఫిజికల్ డైరెక్టర్లు ఉపేందర్, శ్రీనివాస్, సత్యవతి, వెంకటేశ్వర్లు, వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

యాదగిరిగుట్ట: రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటర్ డ్రైవర్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర 3వ మహాసభలకు సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రవాణా రంగంలో ఉన్న ఆటో కార్మికులకు, క్యాబ్, ప్రైవేట్ మోటర్ డ్రైవర్, అండ్ వర్కర్స్‌కు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, ప్రమాద బీమాను రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలన్నారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12వేలను ఇవ్వాలన్నారు. 2019 మోటర్ వాహన చట్టాన్ని రద్దుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో నిర్వహించనున్న రాష్ట్ర 3వ మహాసభలకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు తుమ్మల ఇస్తారి, ఆకుల శ్రీను, మండల కార్యదర్శి గోపగాని రాజు, తుమ్మల మల్లేష్, కొండల్, నాగేష్, రాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



భువనగిరి రూరల్ : సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న కాసం వెంకటేశ్వర్లు

భువనగిరి రూరల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బస్వాపురం గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రతిఒక్కా బలపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చీరిక సురేష్‌రెడ్డి, మండల నమోదు ప్రభారీ పట్నం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మాటూరి అనీల్, నాగు వినోద్, దూసరి గణేష్‌గౌడ్, క్యాసాని శ్రీనివాస్‌యాదవ్, నల్లమాస కుమార్, కదారి వెంకటేశ్, దుర్గపతి శ్రీనివాస్, గుండ్ల కుమార్, మచ్చ విష్ణు, మాటూరి అంజనేయులు, రాసాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుజ్జ గ్రామంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి శక్తి కేంద్రం పరిధిలో శుక్రవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ కేతపల్లి జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదు లక్ష్యం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు, దూడల భిక్షం, భాస్కర్ నర్సింహ, వంగరి రఘు, లక్ష్మీవెంకటేశం, కిరణ్, మహేందర్‌రెడ్డి, వెలిజాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పేరు మార్చడం సరికాదు



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు

ఆలేరురూరల్ : హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ పేరు మార్చడం సరికాదని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పసుపునూరి వీరేశం అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడిన గొప్ప మహానీయుడన్నారు. పొట్టి శ్రీరాములు పేరు బదులుగా సూరవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలని భావించడం ఎంత మాత్రం సరికాదన్నారు. పేరు మార్చి పొట్టి శ్రీరాములను అగౌరవ పర్చడమేన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సీఎచ్.ప్రకాష్, గందె.అంజయ్య, తాటికొండ ఉపేందర్, బెలిత వెంకటయ్య, బిక్షపతి, సత్యం, మంచన మల్లేషం, వెంకటేష్, రాజేశ్వర్, రవి పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి

భువనగిరి : తెలుగు యూనివర్శిటీకి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక గంజ్ మార్కెట్ యార్డులోని పొట్టి శ్రీరాముల విగ్రహం ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ గంగాధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాముల పేరు తొలగించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పసుపునూరి నాగభూషణం, భువనగిరి వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఆకుల రమేష్, జోన్ చైర్మన్ చీకటిమల్ల రాములు, చందా మహేందర్ గుప్తా, చెన్న మహేష్, మనోహర్, రవి, నూనె వెంకటేశ్వర్లు, మంచికంటి వెంకటేశం,పోలా శ్రీనివాస్, వెంకటరమణ,నాగేందర్, చంద్రశేఖర్,లక్ష్మణ్, భాస్కర్ పాల్గొన్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలి

ఆలేరురూరల్ : ఆరోగ్యమిత్రలకు డేటా ప్రాసెసింగ్ అధికారులుగా గుర్తించి, కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు రమేష్ అన్నారు. సమస్యలు పరిష్కారానికి ఆరోగ్యమిత్రలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం ఆలేరు సీహెచ్‌సీ సెంటర్ ఎదుట ఆరోగ్య మిత్రలు మోకాళ్లపై నిల్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మీసాల మల్లేషం, మొగులుగాని కాటమయ్య, చంద్రయ్య, సబిత, సత్యనారాయణ, అనుజ, శారధ, జ్యోతి, ఇందిర, ప్రసందల, జ్యోతి పాల్గొన్నారు.

జాతీయ విద్యావిధానం రద్దుకు ఉద్యమించాలి



సభ్యత్వ కార్డులను చూపిస్తున్న విద్యార్థులు

మోత్కూరు : నూతన జాతీయ విద్యా విధానం రద్దుకు విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, దేశంలో స్వాతంత్ర్య ఉద్యమంలో, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సంఘం చురుకుగా పాల్గొన్న ఘనత దక్కిందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రాంపాక చందు, నాయకులు వినయ్, నవీన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో శుక్రవారం ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డి మాట్లాడారు. ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ తమ ఇళ్లలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలో శుక్రవారం మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. అదే విధంగా చెత్త సేకరణ వాహనాలకు తడి, పొడి చెత్తను ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు, హెల్త్ అసిస్టెంట్ రజిత ఉన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

చౌటుప్పల్ : స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తంగడపల్లి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన క్రీడా పోటీల్లో పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌కు చెందిన 9మంది విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల స్థాయికి ఎంపికయ్యారు. అండర్–14 ఖోఖో బాలికల విభాగంలో ఎం.లోహిత, బాలుర విభాగంలో ఎస్.మణిశ్రీకర్, అండర్–17 బాలుర విభాగంలో ఎస్.చరణ్, పి.వినీల్, అండర్–14 కబడ్డీ బాలుర విభాగంలో జి.కౌశిక్, ఎస్.నర్సింహ , మనోజ్, అండర్–17బాలుర విభాగంలో శ్రీహర్ష, జె.రజనీకాంత్‌లు ఎంపికయ్యారు. విద్యార్థులను చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల అభినందించారు. పీఈటీలు మహేష్, కిరణ్, వెంకటేష్, కరుణాకర్, సుమతి, వినోద ఉన్నారు.



ఎంపికైన విద్యార్థులతో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ మంజుల

కళాకారులను ఆదుకోవాలి



విరాళాలు సేకరిస్తున్న తెలంగాణ ఉద్యమ కళాకారులు

భువనగిరి : తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా ఇన్‌చార్జ్ కొమ్మనబోయిన మహేష్, బంటు తిరుమల్లేష్ అన్నారు. ఖమ్మం వరద బాధితుల కోసం శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఖమ్మం వరద బాధితులకు సహాయం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మార్గం సత్తయ్య, గడ్డం మహేష్, పాండాల ప్రవీణ్, కూరెళ్ల మహేష్, జాన్‌రెడ్డి, పిట్టల శ్రీనివాస్, లింగయ్య, విష్ణు, అంజయ్య, నరసింహ, బాలమణి, యాదగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.2.55లక్షలు పలికిన గణేశ్ లడ్డూ

బీబీనగర్: మండలంలోని పల్లెగూడెం గ్రామంలో నేతాజీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి లడ్డూ వేలం పాటను శుక్రవారం నిర్వహించారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పల్లెయాదిరెడ్డి వేలంలో పాల్గొని రూ.2.55లక్షలకు లడ్డును దక్కించుకున్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని 101 యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధుడి లడ్డూను పోచంపల్లికి చెందిన కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్ రూ. 2,22,222లకు దక్కించుకున్నాడు. కార్యక్రమంలో కౌన్సిలర్ మోటె రజిత రాజు, యూత్ అధ్యక్షుడు వంగూరి బాలకృష్ణ, గౌరవ అధ్యక్షుడు చేరాల సుధీర్, సురేశ్, సతీష్, చేరాల లింగస్వామి, శివశంకర్, దినేశ్, ఉదయ్, నవీన్, పుప్పాల రవి, క్రాంతికుమార్, కట్కూరి లింగస్వామి, చేరాల నవీన్, కిరణ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం వద్ద స్నేహయూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక నిమజ్జన శోభాయాత్ర శుక్రవారం ఘనంగా నిర్వహించా రు. యువనేస్తం యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి లడ్డూను బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు–గాయత్రి దంపతులు 1,00,116రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు.

సంక్షిప్త సమాచారం

రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలి

భూదాన్‌పోచంపల్లి : ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఆ పార్టీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కోట రాంచంద్రారెడ్డి, మంచాల మధు, ప్రసాదం విష్ణు, బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, కృష్ణారెడ్డి, కల్కూరి భిక్షపతి లాలయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

నోట్ బుక్స్, బ్యాగులు అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుజ్జ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పెంటయ్య, మహేష్, నవీన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, వీరమళ్ల కార్తీక్, ఎలిజాల శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ లక్ష్మీగణపతి హోమం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని యువజన జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద శుక్రవారం శ్రీ లక్ష్మీగణపతి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి , గుండు మధు, కౌన్సిలర్ కర్నాటి రవీందర్, భోగ కిరణ్‌కుమార్, శంకర్, భోగ మధు, గంజి రాజు, శ్రీశ్రీ, అమర్, అశోక్, భాను, సాయి, సంపత్‌రెడ్డి, పాండు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా కరకాల రమేష్

భువనగిరిటౌన్ : బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా భువనగిరికి చెందిన కరకాల రమేష్‌ను నియమిస్తూ ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల దానియేల్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

రాజాపేట : మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బి.మంజుల, ఏ.మాధవీలత, కె.వరలక్ష్మి, జి.గణేష్, కె.సత్యనారాయణ, ఆర్.రవీందర్, ఎస్.శ్రీమతి, ఏ.అమృత, ఎండీ అబ్బుల్ అకీ, సౌజన్య, రజిత, రాజు, కళ్యాణితో పాటు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు పీ.శిరోమణిలను శాలువా తో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ జె.కృష్ణ, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ ఉప సర్పంచ్ మృతి

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెపహాడ్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ సుగురు సోమయ్య(56) గురువారం రాత్రి మృతి చెందాడు. ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి శుక్రవారం సోమయ్య మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆమె వెంట ఇంద్రారెడ్డి, మల్లేశం, పంజాల వెంకటేష్, గజెల్లి శంకరయ్య, బీరయ్య, ఏనుగు వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.